నిర్వాసితులకు పరిహారమేదీ !

- ఫీడర్ చానల్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు
- 22 ఏళ్లుగా అందని పరిహారం
- ఆదుకోవాలని వేడుకోలు

చిట్యాల : సాగునీటి వనరులు పెంచేందుకు ఇరవై రెండేళ్ల క్రితం చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామ చెరువులోకి మునుగోడు మండలంలోని కిష్టాపురం నుంచి ప్రభుత్వం ఫీడర్ చానల్ నిర్మించింది. కానీ ఆ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నేటి వరకు పరిహారాన్ని అధికారులు అందించలేదు. దీంతో తాళ్ళవెల్లెంల-కిష్టాపురం ఫీడర్ చానల్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు.

ఇరవై రెండేళ్ల క్రితం..

తాళ్ళవెల్లెంల గ్రామంలో సాగునీటి అవసరాలు, భూగర్భ జల వనరులు పెంచేందుకు మునుగోడు మండలంలోని కిష్టాపురం నుంచి తాళ్ళవెల్లెంల గ్రామ శివారులోని చెరువు మీదుగా ఊకొండి గ్రామం వరకు ఫీడర్ చానల్ నిర్మాణాన్ని 2000-01లో చేపట్టారు. ఈ ఫీడర్ చానల్ నిర్మాణంలో భూములు కోల్పోయిన కిష్టాపురం, ఇప్పర్తి, ఊకొండి గ్రామంలోని రైతులకు అధికారులు పరిహారం అందజేశారు. కానీ తాళ్ళవెల్లెంల గ్రామ పరిధిలో పట్టా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించలేదు. తాళ్ళవెల్లెంల గ్రామ పరిధిలో ఆరు ఫీట్ల వెడల్పుతో సుమారు కిలోమీటర్నర దూరం పైగా ఫీడర్ చానల్ నిర్మాణం చేపట్టారు. ఈ కాల్వకు ఇరువైపులా కరకట్టలను సైతం నిర్మించారు. ఈ ఫీడర్ చానల్ నిర్మాణంలో సుమారు ఇరవై ఐదు మంది రైతులు ఆరేడు ఎకరాల భూమి కోల్పోయారు. తమ భూములకు సంబంధించిన పరిహారం అందించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసినా నేటివరకు ఎలాంటి స్పందన లేదని భూ నిర్వాసితులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోల్పోయిన భూములకు సర్వే చేయించి మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని ఆ గ్రామ రైతులు కోరుతున్నారు.



తాళ్ళవెల్లెంల-కిష్టాపురం ఫీడర్ చానల్

పరిహారం ఇవ్వాలి



తాళ్ళవెల్లెంల-కిష్టాపురం ఫీడర్ చానల్ నిర్మాణంలో పది గుంటలకుపైగా భూమిని కోల్పోయా. కానీ ఇప్పటి వరకు కోల్పోయిన భూమికి పరిహారాన్ని అధికారులు ఇవ్వలేదు. కోల్పోయిన భూమికి మార్కెట్ రేటు ప్రకారం పరిహారాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి.

-బైరు అంజయ్య, రైతు, తాళ్ళవెల్లెంల

రైతులకు న్యాయం చేయాలి



తాళ్ళవెల్లెంల-కిష్టాపురం ఫీడర్ చానల్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి. కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులను గుర్తించి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం పరిహారం అందించాలి. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

-చికిలంమెట్ల అశోక్, చిట్యాల మండలం

ఉద్యోగ భద్రత కల్పించాలి

నాంపల్లి : వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఓఏలు చేస్తున్న రెండో రోజు సమ్మెకు మంగళవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వీఓఏలు సైదాబేగం, అలివేలు, వెంకటమ్మ, రోజారాణి, వసుమతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె రెండరోజు మంగళవారం కొనసాగింది. సమ్మెకు మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్యయాదవ్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు నకిరెకంటి మంగమ్మ సంఘీభావం తెలిపి సమ్మెలో కూర్చున్నారు. వీఓఏలు తండు సుశీల, ఏడాకుల సంధ్య, దీరభద్రయ్య, సత్యనారాయణ, రామసుశీల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

చండూరు : ఐకేపీలో వీఓఏలుగా పనిచేస్తున్న వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండల కేంద్రంలో జరుగుతున్న వీఓఏల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, ధనుంజయ గౌడ్, పి.యాదగిరి, అహల్య, లలిత, అరుణ, రాణి తదితరులు పాల్గొన్నారు.



చండూరులో సమ్మెలో పాల్గొన్న వీఓఏలు

మర్రిగూడలో..

మర్రిగూడ : వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పద్మ, గోపాల్, మానస, యాదిరెడ్డి, సరిత, సుమలత, భాగ్యలక్ష్మీ, శోభ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంత్రులకు వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చండూరు : చండూరు పురపాలక సంఘం పరిధిలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసి, శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనం మంజూరు చేయాలని కోరుతూ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలకు చౌటుప్పల్‌లో చండూరు కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, మంచుకొండ సంజయ్, చిలుకూరి రాధిక శ్రీనివాస్, కొన్‌రెడ్డి యాదయ్య ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ అందించాలని..

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం గ్రామానికి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మంగళవారం చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ మండల నాయకులు కలిసి కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించిన ట్రాన్స్‌ఫార్మర్ అందిస్తానని భరోసా కల్పించినట్లు మండల నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, అశోక్‌గౌడ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

నల్లగొండ టౌన్ : టీబీ వ్యాధి బారినపడిన మహిళలకు నల్లగొండలో కన్మంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు, డీఎస్పీ నర్సింహారెడ్డి, ఐఎంఏ అధ్యక్షురాలు సుచరిత డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్మంతరెడ్డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న అంజయ్య

నల్లగొండ టౌన్ : నల్లగొండ మున్సిపాలిటీలోని 8వ వార్డు అక్కలాయిగూడెంకు చెందిన బొమ్మలగడ్డ రీనా బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. తల్లి చాలీచాలని సంపాదనతో కుటుంబ పోషణ భారమైందని ఇంజనీరింగ్ ఫీజు కట్టడానికి ఇబ్బందులు పడుతున్నామని వాట్సాప్ గ్రూపుల్లో పెట్టింది. స్పందించిన విద్యుత్ అకౌంట్స్ అసోసియేషన్ ఆఫీసర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కొరడాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగరాజు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు జాన్‌శాస్త్రీ, బొజ్జ మహేష్‌కుమార్, విశ్వం తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు..

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన గుండాల శంకర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గంగుల సైదులుయాదవ్, మహేష్, శంకర్, ప్రశాంత్, సైదులు, నర్సింహ, వంశీ, భిక్షం ఉన్నారు.

నాంపల్లి మండలంలో..

నాంపల్లి : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంటిపల్లి వెంకటేష్ వెన్నెముకకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం నల్లగొండ ఆస్పత్రిలో చేరాడు. ఈమేరకు రైతుబంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి మంగళవారం వెంకటేష్‌ను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

రామగిరి(నల్లగొండ) : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించి మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మన్నెం భిక్షం, గండమళ్ళ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉపాధి హామీ కూలీల సమస్యలపై తిప్పర్తి ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు పని దినాలు 200 రోజులకు పెంచి రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. ఆకిటి లింగయ్య, శరత్, భీమగాని గణేశ్, పర్శరాములు, రేణుక, అంజయ్య, సైదులు, జానయ్య పాల్గొన్నారు.



తిప్పర్తి ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధి హామీ కూలీలు

గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా



ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

రామగిరి(నల్లగొండ) : పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాతీయ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకుంటే మే 5వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామన్నారు. అనంతరం ఎంపీడీఓ మహేందర్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, సాయిలు, పరమేష్, భిక్షం, లాలయ్య, సైదులు, జానమ్మ, వెంకన్న, మరియమ్మ, సైదమ్మ, వీరారెడ్డి, సత్తయ్య, నరేష్, ఇమామ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి మండల బంద్ విజయవంతం

నాంపల్లి : పాత తాలుకా కేంద్రమైన నాంపల్లి మండలానికి 100 పడకల ఆస్పత్రి కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలో బంద్ పాటించారు. నాంపల్లిలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు 80 కిలో మీటర్ల దూరంలో ఉన్న నాంపల్లిని వదిలి, చౌటుప్పల్‌లో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడం కక్ష పూరిత చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెపాక వేలాద్రి, యాదయ్య, నాంపల్లి సంజీవ, జగ్గారెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపాక వెంకటయ్య, గిరి స్వామి, కొరె సత్తయ్య, కానుగుల మహేష్, బీజేపీ నాయకులు పానగంటి మహేష్, దాచపల్లి నర్సింహ, బీఎస్పీ నాయకులు పూదరి నర్సింహ, పల్లెటి వినోద్ తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు కీలకం



మాట్లాడుతున్న బంగారు శృతి

రామగిరి(నల్లగొండ) : బీజేపీ బలోపేతానికి బూత్ కమిటీలు కీలకమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా ఇన్‌చార్జ్ ఆర్.ప్రదీప్ అన్నారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బూత్ సశక్తికరణ్ అభియాన్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జిల్లాలో అన్ని మండల కమిటీలు, మోర్చాల కమిటీలు బూత్ స్థాయిలో సమర్థవంతంగా పని చేస్తున్నాయన్నారు. బూత్ కమిటీలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా సహ ఇన్‌చార్జ్ గోపి, నాయకులు ఓరుగంటి రాములు, గోలి మధుసూదన్‌రెడ్డి, కవిత, కె.యాదగిరిరెడ్డి, కర్నాటి సురేష్, కంకణాల నివేదితరెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

మర్రిగూడ : మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మర్రిగూడ అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి ప్రజలకు ప్రమాదాలు జరిగితే దేవరకొండ, నల్లగొండ, హైదరాబాద్ పట్టణాలకు వెళ్లాలంటే గంటల తరబడి ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మండల ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలన్నారు. ఉప సర్పంచ్ అలివేలునర్సింహ, వార్డు మెంబర్లు పగడాల రఘు, మోదుగు రాజేందర్, గ్యారె యాదయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, అల్వాల్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, సిరిపంగి శ్రీను, సుందర్, లింగయ్య, అంజయ్య, యాదయ్య, యాదగిరిరెడి, రమేష్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో డిగ్రీ విద్యార్థిని ప్రతిభ



యామిని

నల్లగొండ రూరల్ : ఇంటర్నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌లో నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎంపీసీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని యామిని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఇటీవల నేపాల్‌లో అండర్-18 విభాగంలో ఇండియా జట్టు నేపాల్‌తో తలపడి రన్నర్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో యామిని ఉత్తమ ప్రతిభ కనబరిచిందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. మే 5న గోవాలో జరగనున్న టోర్నమెంట్‌కు యామని ఎంపికైందన్నారు. పట్టణంలోని సావర్కర్ నగర్‌కు చెందిన కందికొండ యామిని కబడ్డీలో ప్రతిభ కనబర్చడంపై కళాశాల అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

మర్రిగూడ : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మార్చి 31, 2005 సంవత్సరానికి కంటే ముందు జన్మించిన వారు ఓటు హక్కుకు అర్హులన్నారు. ఆయన వెంట డీటీ జూటూరు తారక రామన్, ఆర్ఐ బషీర్‌అలీ సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

చిట్యాల : నకిరేకల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ డిమాండ్ చేశారు. గుండ్రాంపల్లి గ్రామంలో ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అంతకుముందు ఆ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పది వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, దుబ్బ పద్మకుమార్, బండ కిష్టయ్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, ముదుసూదన్, విగ్నేశ్వర్, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాదరక్షలు అందజేత

చిట్యాల : పట్టణంలోని సంతోష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 50 మంది చిన్నారులకు పాదరక్షలు, స్వీట్లు, చాక్లెట్స్‌ను మంగళవారం సత్యసాయి సేవా సమితి భక్త బృందం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలలో ఐదో వార్డు కౌన్సిలర్ జడల పూలమ్మ చినమల్లయ్య, సత్యసాయి సేవా సమితి భక్త బృందం సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ, చందనాగలక్ష్మీ, మేడిశెట్టి భారతమ్మ, ఏళ్ళ జ్యోతి, డోగిపర్తి సువర్ణ, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, ఆయా మమత పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి



నార్కట్‌పల్లి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : మైనార్టీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న కిట్‌లను మంగళవారం మండల కేంద్రంలో ముస్లింలకు ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం 9 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అజీజ్, చాంద్‌పాషా, జాని తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో ఇఫ్తార్ విందు

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మసీదులో మంగళవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ పులి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజారెడ్డి, పుల్లెంల ముత్తయ్య, కో ఆప్షన్ సభ్యుడు వాజిద్, వార్డు సభ్యుడు అజీజ్, షబ్బీర్ హుస్సేన్, చాంద్‌పాషా, ఆసిఫ్, జాని, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి పట్టణ అభివృద్ధికి కృషి

నార్కట్‌పల్లి పట్టణాన్ని మోడల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీకి రోడ్డు వైపు స్థలం ఎక్కువ ఉన్నందున షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తే ఆర్టీసీకి ఆదాయం రావడంతోపాటు చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పట్టణంలోని మునుగోడు చౌరస్తా నుంచి అమ్మనబోలు చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులకు రెండు రోజుల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆయన వెంట సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు తదితరులు ఉన్నారు.

కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి

నకిరేకల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఏపీఎం ప్రభాకర్, ఐకేపీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మునగాల సుధాకర్‌రావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు దీపక్, దయానంద్, విజయప్రసాద్, దళితబంధు జిల్లా కమిటీ సభ్యుడు లవంగి నర్సింహ, పంచాయతీ కార్యదర్శి మాలతి, సిబ్బంది సంధ్యారాణి, లక్ష్మీ, ఫైమీనా, యాదగిరిరావు, సత్తయ్య, సబిత పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ



పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న జడ్జి కావ్య

నకిరేకల్ : నకిరేకల్ మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తాటికల్ వృద్ధాశ్రమంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ సివిల్ జడ్జి కావ్య హాజరై వృద్ధులకు పండ్లు, బ్రెడ్, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరబ్రహ్మం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తక్కెలపల్లి ప్రభాకర్‌రావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి, వృద్ధాశ్రమ అధ్యక్షుడు బొల్లం కృష్ణమూర్తి, న్యాయవాదులు ఉప్పల వెంకటరమణ, పోతుల మల్లయ్య, బిచినేపల్లి ప్రకాష్‌రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.రాంమోహన్‌రావు, పాల్గొన్నారు.

స్రవంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

మునుగోడు : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాల్వాయి స్రవంతి రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మునుగోడు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఆమె నివాసానికి వెళ్లి సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మేకల ప్రదీప్‌రెడ్డి, మేకల మల్లయ్య, బొల్లం వెంకన్నయాదవ్, మారగోని అంజయ్యగౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, బాతరాజు సత్తయ్య ఉన్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ



నాంపల్లిలో రోడ్డుపై ఉన్న చెత్త కుప్ప

నాంపల్లి : మండల కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. నాంపల్లి గ్రామంలోని పలు కాలనీల్లో ఉన్న డ్రెయినేజీలు శిథిలావస్థకు చేరాయి. మురికి కాల్వల్లో ఉన్న చెత్తను కార్మికులు తీసి 25 రోజులు గడుస్తున్నా ఇంతవరకు చెత్తను ఎత్తడం మరిచిపోయారు. దీంతో రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. తీసిన చెత్త మళ్లీ కాల్వలో పడే వరకు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోకి ఎత్తే పరిస్థితి లేదు. సర్పంచ్ హైదరాబాద్‌లో ఉంటూ గ్రామానికి చుట్టపుచూపుగా వస్తున్నారని, గ్రామ సమస్యలు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంబంధిత మండల అధికారి పట్టించుకుని పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మందుబాబులకు అడ్డాగా 'కల్లాలు'

- సీసాలు పగులగొడుతుండడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు
- పోలీసులు మందలించినా మారని తీరు

కనగల్ : రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులతో వ్యవసాయ భూముల వద్ద కల్లాలను ఏర్పాటు చేయించింది. ఆసక్తి ఉన్న చాలా మంది రైతులు పలు గ్రామాల్లో తమ వ్యవసాయ బావుల వద్ద ఈ కల్లాలను నిర్మించుకున్నారు. ఈ కల్లాల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.60వేల నుంచి రూ.80వేల వరకు వెచ్చించింది.

మారని మందుబాబుల తీరు

రైతులు నిర్మించుకున్న ఈ కల్లాలు వారి అవసరం కంటే మందుబాబులకే ఎక్కువ ప్రయోజనం కలుగుతోందని పలువురు పేర్కొంటున్నారు. చీకటి పడితే చాలు మందుబాబులు కల్లాల్లోకి వచ్చి మద్యం సేవిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. తాగి ఊరికే వెళ్లకుండా మందు, బీరు సీసాలను పగులగొడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లాల వద్దే పొలాలు ఉండడంతో పగిలిన సీసా పెంకులు కూడా అందులో వేస్తుండడంతో కాళ్లకు గుచ్చుకుంటున్నాయని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే పలుమార్లు పోలీసులు మందలించినా మందుబాబుల తీరు మారడం లేదని రైతులు పేర్కొంటున్నారు.



పగిడిమర్రిలో కల్లం వద్ద మద్యం సీసాలు

బీరు సీసాలు పగులగొడుతున్నారు

రాత్రివేళ మందుబాబులు వచ్చి కల్లాల వద్ద ఇష్టారాజ్యంగా మద్యం సేవిస్తున్నారు. తాగిన తర్వాత వారి సరదా కోసం మందు, బీరు సీసాలను పగులగొడుతున్నారు. పక్కనే వ్యవసాయ పొలాలు ఉండడంతో అందులో సీసా పెంకులు పడుతున్నాయి. నాటు వేసేందుకు వచ్చిన కూలీలు, రైతుల కాళ్లకు సీసా పెంకులు గుచ్చుకుంటాయేమో అని భయపడాల్సి వస్తుంది.

– సుంకిరెడ్డి కేశవరెడ్డి, రైతు, పగిడిమర్రి

దోషులను కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్ : నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామంలో దళిత యువకుడు నవీన్‌ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం నవీన్ తల్లిదండ్రులతో కలెక్టర్, ఎస్పీని కలిసి తమకు న్యాయం చేయాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. అనంతరం పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. ఆదిమూలం శంకర్, బకరం శ్రీనివాస్, సైదులు, కొండేటి శ్రీను, రేఖల సైదులు, బాలకృష్ణ, బొజ్జ చిన్న, భిక్షం, పోలె రవి, శివకుమార్, నర్సింహ, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే కిశోర్ పూజలు



పూజలు చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్

కనగల్ : భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా శంకర్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, కౌన్సిలర్ ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.